జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

సోమవారం 01 డిసెంబర్ 2025 పేజీలు : 14






## నామినేషన్ల పర్వం ప్రారంభం

## సాగర్ సందర్శించిన రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్



**నాగార్జునసాగర్,నవంబర్ 30 ప్రజా జ్యోతి**

ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జున సాగర్ ను ఆదివారం రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ కందుల చంద్రారెడ్డి కుటుంబ సమేతంగా సందర్శించారు.సాగర్ సందర్శనలో భాగంగా నాగార్జునకొండ మ్యూజియాన్ని,అక్కడ పునర్మించిన సింహాల విహారం, మహాస్తూపము, అశ్వమేధ యజ్ఞ శాల మొదలగు వాటిని వీక్షించారు. అనంతరం నాగార్జునసాగర్ ప్రధాన డ్యామ్ ను,బుద్ధవనాన్ని సందర్శించారు.బుద్ధ వనములోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతులను వెలిగించారు అనంతరం బుద్ధ వనం కండువాల, బ్రోచర్లతో తో బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన సత్కరించారు.వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునకొండ చారిత్రక విశేషాలను, బుద్ధవనం వివరాలను తెలియజేశారు. వీరితోపాటు రెవెన్యూ ప్రోటోకాల్ ఆర్ఐ దండ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## యాదగిరిగుట్టలో అన్నదాన ప్రసాద వితరణ

# కేంద్రం ప్రారంభం








**యాదగిరిగుట్ట నవంబర్ 30(ప్రజా జ్యోతి)**

రాజు వేగేశ్న ఫౌండేషన్ దాత సహకారం తో నిర్మించిన నూతన అన్న ప్రసాద వితరణ కేంద్రాన్ని ప్రారంభించారు కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ ఈఓ వెంకట్రావు, ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి, దాత అనంత కోటి రాజు వేగేశ్న, అనంతరం ధర్మ దర్శనం భక్తులతో దర్శన సమయం సదుపాయముల పై ఆరా తీస్తున్న కార్యనిర్వహణాధికారి వెంకట్రావు

## అంతర్గత పొత్తుల వైపు పార్టీల చూపులు




## మునగాల ఎన్నికల క్లస్టర్‌ను పరిశీలించిన కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్



**మునగాల నవంబర్ 30 (ప్రజా జ్యోతి):-**

సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మంగళవారం మునగాల క్లస్టర్‌ను సందర్శించి, గ్రామపంచాయతీ రెండో విడత ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నవంబర్ 30 నుండి డిసెంబర్ 2 వరకు గ్రామపంచాయతీ స్థానిక సంస్థల రెండో విడత ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 49 ఎన్నికల క్లస్టర్లు ఏర్పా టు చేసినట్లు, వీటి ద్వారా అభ్యర్థుల నా మినేషన్లు స్వీకరిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

## క్లస్టర్ కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్ హనుమంతరావు

**రామన్నపేట నవంబర్ 30 ప్రజా జ్యోతి.**

గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు. ఆదివారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ క్లస్టర్ కేంద్రాలను ఆయన పరిశీలించారు .అనంతరం మాట్లాడుతూ ఎన్నికలు పూర్తి అయ్యేంతవరకు అప్రమంతంగా ఉండి ఎలాంటి అవంచనియా సంఘటనలను జరగకుండా చూడాలన్నారు. నిబంధనల మేరకు పకడ్బందీగా ఎన్నికలు ప్రక్రియను నిర్వహించాలన్నారు .సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. తహసిల్దార్ లాల్ బహదూర్ ఎంపీడీవో రాములు ఉన్నారు.



# పంచాయతీ ఎన్నికల నామినేషన్ల పర్వం ప్రారంభం







**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 30 (ప్రజాజ్యోతి):**

గ్రామపంచాయతీ ఎన్నికల రెండవ దశలో భాగంగా భూదాన్ పోచంపల్లి మండలంలో ఆదివారం నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ సందర్భంగా అన్ని గ్రామాల్లో కలిపి సర్పంచ్ నామినేషన్ 15, వార్డు సభ్యుల నామినేషన్ 24 స్వీకరించారు. ఇంద్రియాల గ్రామంలో సమయం తరువాత కూడా నామినేషన్ వేయడానికి అభ్యర్థులు లైన్ లో నిలబడ్డారు. నామినేషన్ల ప్రక్రియ డిసెంబర్ 2 వరకు కొనసాగనుంది. మండలంలోని ఏడు నిర్దేశిత నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో రిటర్నింగ్ అధికారులు ఉదయం నోటిఫికేషన్లు విడుదల చేసి, అనంతరం ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు సర్పంచ్ మరియు వార్డు సభ్యుల పదవుల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ప్రతి కేంద్రంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్కుల వద్ద గ్రామ పంచాయతీ కార్యదర్శులు అభ్యర్థుల పన్ను బకాయిలను పరిశీలించడంతో పాటు వివిధ ప్రశ్నలకు సమాధానాలు అందిస్తున్నారు. ఇక, చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి ఆదివారం మండలంలోని ఐదు నామినేషన్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. దంతూరు కేంద్రంలో విలేకరులతో మాట్లాడిన ఆయన నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరుగుతోందని తెలిపారు. ఆయన వెంట సహాయ జిల్లా ఎన్నికల అధికారి, ఎంపీడీవో ఆర్. భాస్కర్, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# అంతర్గత పొత్తుల వైపు పార్టీల చూపులు

**గ్రామాలలో ఉన్న పరిస్థితిని బట్టి పొత్తులపై చర్చలు**


**గిరిజన తండాలలో ఏకగ్రీవాల కోసం ప్రయత్నాలు**

**కొన్ని గ్రామాలలో బిఆర్ఎస్, బిజెపి ఒకవైపు..**

**కాంగ్రెస్, సిపిఐ, సిపిఎంలు మరోవైపు**

**సంస్థాన్ నారాయణపురం,**

నవంబర్ 30, (ప్రజాజ్యోతి) : గ్రామపంచాయతీ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు ఎత్తులు పై ఎత్తులు వేస్తూ గెలిపే లక్ష్యంగా గ్రామాల వారీగా అంతర్గత పొత్తులకు అర్రులు చాస్తున్నట్లుగా తెలుస్తోంది. గత రెండు రోజులుగా అంతర్గత పొత్తుల కోసం పార్టీల మధ్య గ్రామాల వారీగా చర్చలు జరుగుతున్నట్లుగా తెలుస్తుంది. పార్టీ గుర్తులకు అతీతంగా జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎక్కువ స్థానాలను గెలుకోవాలని ఉద్దేశంతో పొత్తుల వైపు ఆలోచిస్తున్నట్లుగా తెలుస్తుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున అత్యధిక స్థానాలను గెలవాల్సిన పరిస్థితిలు ఆ పార్టీ ముందు నెలకొన్నాయి. అందుకే సిపిఐ తో పాటు సిపిఎం పార్టీని కూడా కలుపుకొని అధిక స్థానాలను గెలుచుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతర్గత పొత్తులకు తెరతీసినట్లుగా తెలుస్తుంది. ఆ పార్టీకి అసెంబ్లీ ఎన్నికల నుంచి రాష్ట్రస్థాయిలో సిపిఐ పార్టీతో అవగాహన ఏర్పడింది. అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ స్వతంత్రంగా వ్యవహరించిన సంగతి తెలిసింది. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అవకాశాన్ని బట్టి కాంగ్రెస్ పార్టీతో ఒప్పందం కుదుర్చుకోవాలని సిపిఎం పార్టీ నాయకులు ఆలోచిస్తున్నట్లుగా తెలిసింది. అందులో భాగంగా కాంగ్రెస్ నాయకులు సిపిఐ సిపిఎం నాయకులను సంప్రదించినట్లుగా తెలుస్తుంది. ఈ సందర్భంగా మండలంలోని 31 గ్రామపంచాయతీలలో సిపిఐ పార్టీ 9 సర్పంచ్ స్థానాలను, సిపిఎం పార్టీ ఐదు సర్పంచ్ స్థానాలను కావాలని కాంగ్రెస్ పార్టీ ముందు డిమాండ్ ను పెట్టినట్లుగా తెలిసింది. కాంగ్రెస్ పార్టీకి 17 స్థానాలను వదిలేసాయి. వీటిలో మరికొన్ని ఉపసర్పంచ్ స్థానాలను కోరుతున్నాయి. ఈ డిమాండ్ల నుంచి సిపిఐ కి నాలుగు, సిపిఎం




పార్టీకి మూడు సర్పంచ్ స్థానాలను ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ఆలోచిస్తున్నట్లుగా నాయకుల ద్వారా తెలిసింది. ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ సైతం గతంలో ఉన్న తమ పట్టణం నేర్పుకోవడానికి బిజెపితో అంతర్గత పొత్తులకు తెరతీసినట్లుగా తెలుస్తుంది. 31 గ్రామపంచాయతీలలో బిజెపి ఐదు సర్పంచ్ స్థానాలను, మరో ఐదు ఉపసర్పంచ్ స్థానాలను కోరుతున్నట్లుగా తెలుస్తుంది. సంస్థాన్ నారాయణపురం మండలంలో మూడో విడతగా సర్పంచ్ ఎన్నికలు జరగనున్నాయి. దీనితో మరో రెండు రోజుల్లో అన్ని పార్టీల మధ్య అంతర్గత పొత్తులు పూర్తి చేయడానికి కసరత్తులు చేస్తున్నట్లుగా రాజకీయ పార్టీల నాయకులు వివరిస్తున్నారు. ఇదిలా ఉండగా గిరిజన తండాలలో మాత్రం పార్టీలు ఏవైనా కొన్ని తండాలలో ఏకగ్రీవాలు చేసుకోవడానికి తీవ్రంగా ప్రయత్నాలు జరుగుతున్నట్లుగా తెలుస్తుంది.

# ఇష్టపడి చదివితే లక్ష్యసాధన సులభతరం

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య**

విద్యార్థులు ఇష్టపడి చదివితే ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించడం సులభతరం అవుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని షెడ్యూల్డ్ కులముల బాలికల కళాశాల, సంక్షేమ వసతి గృహాన్ని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ తో కలిసి సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు తాము ఎంచుకున్న కోర్సులను ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని తెలిపారు. ప్రభుత్వం విద్యావ్యవస్థను బలోపేతం చేస్తూ, విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుత ప్రపంచంలో భారత్ దేశంలో మాత్రమే నైపుణ్యాలతో కూడిన యువత అందుబాటులో ఉందని, విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించి మంచి స్థానాల్లో స్థిరపడాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు చలికాలం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కె ధర్మానంద్ గౌడ్, వసతి గృహ సంక్షేమ అధికారి డి చందన, విద్యార్థినులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి భగవత్ గీత పోటీలలో రెండవ బహుమతి సాధించిన శ్రీవాణి హై స్కూల్ విద్యార్థిని కృష్ణవేణి:

మరికల్: హైదరాబాద్ లో భజరంగ్ దళ్ – విశ్వహిందూ పరిషత్ వారి ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి భగవత్ గీతా కంఠస్థ పోటీలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన శ్రీవాణి పాఠశాల విద్యార్థులు. రాష్ట్ర ఉన్నత స్థాయిలో కృష్ణవేణి రెండవ స్థానం నిలవడం మరికల్ మండల కేంద్రానికి గర్వకారణం.గతంలో కూడా తెలియచేసినట్టు శ్రీవాణి హై స్కూల్ పాఠశాలలో ఆధునిక విద్యతో పాటు ఆధ్యాత్మిక విద్యను కూడా అందిస్తున్న మరికల్ మండల పాఠశాల అని మరోసారి రాష్ట్రస్థాయిలో రెండవ బహుమతి సాధించి నిరూపించుకోవడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపల్ వినతమ్మ అన్నారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం పూర్ణిమ వెంకటేశ్వర్లు మరియు ప్రిన్సిపాల్ వినీతమ్మ , ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియచేయడం జరిగింది.



# వాసవి క్లబ్ సేవలు అభినందనీయం .. వంగపల్లి అంజయ్య స్వామి

**ఆలేరు నవంబర్ 30 ప్రజా జ్యోతి**

వాసవి క్లబ్ సేవలు అభినందనీయం అని వాసవి ఉపాసకులు ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి అన్నారు,వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ వి 104ఏ మిర్యాలగూడ పట్టణంలో ఎస్వీ కన్వెన్షన్ లో డిస్ట్రిక్ట్ కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది గత 11 నెలల కాలంలో నిర్వహించినటువంటి సేవా కార్యక్రమాల గురించి ముఖ్య అతిథిగా హాజరైన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణ వివరించి వన్ జీరో ఫోర్ ఎ లీడర్లు అందరినీ అభినందించారు, ఇరుకుల రామకృష్ణ ను పలువురు వాసవి నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది సన్మానించిన ప్రముఖులలో గవర్నర్ టీం తో పాటు ఐఇసి ఆఫీసర్లు ఐపీసీలు డిస్టిక్ ఆఫీసర్లు ఆర్.సిలు జెడ్సిలు పి ఎస్ టి లు కైలాసపురం కాచారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం వ్యవస్థాపకులు వాసవి ఉపాసకులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ వాసవి క్లబ్ సేవలు అభినందనీయమని ఇంటర్నేషనల్ వాసవి క్లబ్



ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు అద్భుతంగా నిర్వహిస్తున్నారని వారిని వాసవి క్లబ్ సభ్యులను అభినందించి వాసవి మాత చల్లని చూపు అందరి పై ఉండాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో ఆకుల రమేష్ సామా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా బచ్చలకూరి నాగరాజు మాదిగ





**కోదాడ టౌన్, నవంబర్ 30 (ప్రజా జ్యోతి):**

ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా యువసేన అధ్యక్షుడిగా కోదాడ పట్టణానికి చెందిన బచ్చలకూరి నాగరాజు నియామకం అయ్యారు. ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి సమావేశంలో అధ్యక్షుడిగా నాగరాజు, జిల్లా సహాయ కార్యదర్శిగా పోలంపల్లి శ్రీనివాస్ మాదిగలకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ తెలంగాణ బలోపేతానికి, మాదిగ జాతి శ్రేయస్సు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో నియమించిన రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగకు సహకరించిన ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ జిల్లాల అధ్యక్షులు చింతాబాబు మాదిగకు జిల్లా అధ్యక్షులు పరిదెల రవికుమార్ కు జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కాంగ్రెస్ పార్టీ మాటూరు సర్పంచ్ అభ్యర్థిగా సిద్దులు

**ఆలేరు నవంబర్ 30 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని మాటూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా జన్నె సిద్ధులును ఆదివారం మండల పార్టీ అధ్యక్షుడు గంగాపురం మల్లేష్ ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సైనికుడు లాగా పనిచేసి సిద్ధులు గెలుపు కోసం కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలకు ఇస్తున్న సంక్షేమ పథకాలను ఓటర్లకు సూచిస్తూ వారి గెలుపుకై కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొంత మోహన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



# గొలనుకొండ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఇందూరి యాదగిరి రెడ్డి



**ఆలేరు నవంబర్ 30 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం షరాజిపేట గ్రామంలో గొలనుకొండ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఇందూరి యాదగిరి రెడ్డి భారీ ర్యాలీతో నామినేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గొలనుకొండ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఇందూరి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా ఎన్నో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి ముందుకు సాగుతుంది. వ్యవసాయ, పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేయడానికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులు,మహిళలు అన్ని రంగాల్లో ముందుండే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది.అదేవిధంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలన్న మన గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు సిసి రోడ్లు సహకారంతో మన గ్రామాన్ని ఇంకా అభివృద్ధి పథంలో నడిపిస్తానని కావున నన్ను భారీ మెజారిటీతో గెలిపించి ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దేవిరెడ్డి గూడెంలో బిఆర్ఎస్ లో చేరిక

**ఏడో వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిగా గోరటి శివశంకర్**



**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 30, (ప్రజాజ్యోతి) :**

సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేలు గ్రామపంచాయతీ దేవి రెడ్డి గూడెం గ్రామంలో వివిధ పార్టీల నుంచి పలువురు ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీ గ్రామాలలో చేసిన అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు గ్రామ శాఖ అధ్యక్షుడు వీరమల్ల జంగయ్య గౌడ్ ప్రకటించారు. బిఆర్ఎస్ పార్టీలో వడ్డేపల్లి స్వామి, గుండె దుర్గయ్య, సామ వీరయ్య, యానాల అంజిరెడ్డి, గుండె లక్ష్మణ్, సామా మధుకర్ రెడ్డి తో పాటు పలువురు తమ కుటుంబాలతో చేరారు. అనంతరం ఏడో వార్డు అభ్యర్థిగా గోరటి శివశంకర్ ను బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి నల్పరాజు పద్మ స్వామి, బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు నలపరాజు రమేష్, మాజీ సర్పంచ్ కట్టెల బిక్షపతి, మాజీ ఎంపీటీసీ ఈసం యాదయ్య, రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ వెనుముల జగన్ రెడ్డి, ప్రాచీన శివాలయం మాజీ చైర్మన్ వర్ధన్ నాగార్జున, మాజీ వార్డు సభ్యులు వరికుప్పల బిక్షపతి, ఈసం సుగ్రీవులు, జాజుల ముఖేష్ గౌడ్, తేలుకుంట్ల సంజయ్, ఈసం నవీన్ ,గడ్డమీది రాజశేఖర్, చిలక రాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నార్కట్ పల్లి, నవంబర్ 30 ( ప్రజా జ్యోతి ): మండల కేంద్రంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఇటీవల అనారోగ్య తో మరణించగా వారి దశదినకర్మ హాజరై చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి, నల్ల వెంకన్న, ఎల్లెందుల కిట్టు, సట్టుసత్తయ్య, సాగర్ల సైదులు యాదవ్, బోయపల్లి నరసింహ గౌడ్ పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యలను పరిష్కారించాలి

## -జర్నలిస్ట్ మహాధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలి

## -టియుడబ్ల్యూజే (ఐజేయు)కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు

## సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కోలా నాగేశ్వరావు



**హుజూర్ నగర్, నవంబర్ 30 (ప్రజా జ్యోతి):**

జర్నలిస్టుల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కారించాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కోలా నాగేశ్వరరావు లు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు అందని ద్రాక్ష లాగా మారిందన్నారు. ప్రభుత్వాలు మారిన జర్నలిస్టుల జీవితాలలో వెలుగులు నింపడం లేదన్నారు. డిసెంబర్ 3న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హుజూర్ నగర్ ప్రెస్ క్లబ్ పట్టణ అధ్యక్షుడు పిల్లలమర్రి శ్రీనివాసరావు, బసవోజు శ్రీనివాసచారి, రాంప్రసాద్, రావుల రాజు, కోమరాజు అంజయ్య, మీరా తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నామినేషన్లకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు



**మునగాల నవంబర్ 30 (ప్రజా జ్యోతి):**

మునగాల మండలంలోని రేపాల గ్రామంలో జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల రెండో విడత నామినేషన్ కార్యకలాపాలను జిల్లా ఎస్పీ నరసింహా ఐపీఎస్ గారు సోమవారం పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల్లో అమలవుతున్న భద్రతా చర్యలను సమీక్షించిన ఎస్పీ, ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అంతరాయం లేకుండా ఐదు అంచెల పోలీస్ బందోబస్తును తప్పనిసరిగా అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిధిలో ఆంక్షలు తప్పనిసరిగా అమల్లో ఉండాలని, అనుమతులు కలిగిన వ్యక్తులకే కేంద్రాల ప్రవేశం కల్పించాలని ఆయన సూచించారు. జన సమూహాలు కూడరాకుండా ఇప్పటికే నిషేధ ఆజ్ఞలు అమల్లో ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని, గ్రామాలలో శాంతి భద్రతలతో ఎన్నికల నిర్వహణకు ప్రజలంతా సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. గెలుపు%-%ఓటములు సహజమని, గ్రామీణ సౌహార్దాన్ని దెబ్బతీయే సంఘటనలకు ఎవ్వరూ పాల్పడవద్దని కోరారు. గతంలో నేరాలకు పాల్పడిన వారు లేదా సమస్యలు సృష్టించే అవకాశమున్న వ్యక్తులను ముందస్తుగా బైండోవర్ చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన పక్షంలో రూ.2 లక్షల నుండి రూ.5 లక్షల వరకు పూచీకత్తు చెల్లించే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో కోదాడ డివిజన్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, ఎస్సై ప్రవీణ్ కుమార్ తదితర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలి

## బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు నర్రి నరసింహ

సంస్థాన్ నారాయణపురం,
నవంబర్ 30, (ప్రజాజ్యోతి) : త్వరలో జరగబోయే గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డు మెంబర్ల ఎన్నికల్లో మెజార్టీగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు నర్రి నరసింహ కోరారు. ఆదివారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామ సర్పంచు వార్డు మెంబర్లుగా అధిష్టానం ఎవరి పేరు ప్రకటించినా వారిని గెలిపించుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్త సైనికుడి లాగా పనిచేసి సర్పంచ్, వార్డు మెంబర్లను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం, లారీ బిక్షం, నాయకులు జక్కిడి ధన్వంత్ రెడ్డి, బొడ్డుపల్లి గాలయ్య, జక్కిడి యాదిరెడ్డి, వడ్డేపల్లి రాములు, అంతటి భాగ్యలక్ష్మి, పల్లె గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ ను విడి కాంగ్రెస్‌లో చేరిన గుమ్మడవల్లి యువత



**కొండమల్లేపల్లి, నవంబర్ 30,(ప్రజాజ్యోతి):**

మండలంలోని గుమ్మడవల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయి. గ్రామ స్థాయిలో మౌలిక వసతుల విస్తరణ, కుటుంబాల దాకా చేరుతున్న సంక్షేమ పథకాల ప్రభావంతో యువతలో కాంగ్రెస్ వైపు పెద్ద ఎత్తున ఆకర్షణ ఏర్పడింది. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన పంగరాము, నవుసులింగం, నవుసులింగస్వామి, నవుసుశ్రీశైలంతో పాటు 8 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొత్తగా చేరిన వారికి కాంగ్రెస్ నేతలు కండువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు. నేతలు మాట్లాడుతూ గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభావం వేగంగా పెరుగుతోంది. పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులే ఈ చేరికలకు కారణం అని తెలిపారు. గ్రామ ప్రజలకు ప్రయోజనం చేకూర్చే విధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డు, మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఉచిత విద్యుత్ యువతకు ఉద్యోగ భరోసా, రైతులకు రెండు లక్షల రుణమాఫీ సంక్షేమ పథకాల పారదర్శక అమలు వంటి కార్యక్రమాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ బోడ యాదయ్య, మాజీ ఎంపీటీసీ బొడ్డుపల్లి సైదులు, సీనియర్ నాయకుడు బచ్చునబోయిన శ్రీను, పంగ యాదయ్య, ఆదిరాల రమేష్, బొడ్డుపల్లి నిరంజన్, యువజన సంఘం నాయకులు షేఖ్ ఫయాజ్, శంకర్, నరసింహ, రామకృష్ణ, శివ, విజయ్, కొండల్ తదితరులు హాజరయ్యారు.

# అమీనాబాద్ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఖరారు

అనంతగిరి, నవంబర్ 30 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సాదే కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఇంచార్జ్ మండల గౌరవ అధ్యక్షుడు కొండపల్లి వాసు, మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు ఆధ్వర్యంలో సర్పంచ్ అభ్యర్థిగా చిలకమూడి సంధ్యారాణి శ్రీనివాసరావు పేరును ఖరారు చేసింది. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి సంధ్యారాణి శ్రీనివాసరావు మాట్లాడుతూ తమపై నమ్మకంతో సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం కల్పించిన అధిష్టానానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు ఓటు వేసి సర్పంచిగా అవకాశాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు,,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల నామినేషన్లకు మంచి స్పందన

## ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్




**మునగాల నవంబర్ 30 (ప్రజా జ్యోతి):%-**

మునగాల మండల పరిధిలో జరుగుతున్న గ్రామపంచాయతీ రెండో విడత సాధారణ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్లకు అభ్యర్థులు మంచి స్పందన చూపుతున్నారు. మొత్తం 10 సర్పంచ్ స్థానాలకు, 12 వార్డు సభ్యుల స్థానాలకు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు మండల అభివృద్ధి అధికారి రమేష్ దీన్‌దయాల్ తెలిపారు. మండల వ్యాప్తంగా ఆరు క్లస్టర్లను ఏర్పాటు చేసి నామినేషన్ స్వీకరణను నిర్వర్తిస్తున్నట్లు ఆయన చెప్పారు. క్లస్టర్ వారీగా నామినేషన్లు గణపవరం క్లస్టర్: 1 సర్పంచ్, 6 వార్డ్ మెంబర్ నామినేషన్లు,మునగాల క్లస్టర్: 5 సర్పంచ్, 6 వార్డ్ మెంబర్ నామినేషన్లు,రేపాల క్లస్టర్: 3 సర్పంచ్ నామినేషన్లు, నేలమర్రి క్లస్టర్: 1 సర్పంచ్ నామినేషన్ దాఖలు అయినట్లు, మొత్తం నామినేషన్ల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోందని, అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎంపీడీవో తెలిపారు.

# సర్పంచ్ వార్డ్ మెంబర్లుగా పోటీ చేసే అభ్యర్థులు ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు పొందాలి



**గుండాల, నవంబర్ 30 (ప్రజా జ్యోతి):**

స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులు ఆదాయ మరియు కుల ధ్రువీకరణ పత్రాలు సిద్ధం చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి చండి రాణి పత్రికా ప్రకటనలు తెలిపారు. ఈ ధ్రువీకరణ పత్రాలు ఎన్నికల నామినేషన్ దాఖలకు ముఖ్యమైన పత్రాలని పేర్కొన్నారు. అభ్యర్థులు స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించి, వెంటనే ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు పొందాలని నూతన బ్యాంక్ అకౌంట్ తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు.

### సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టొద్దు...

హాలియా,నవంబర్30(ప్రజా జ్యోతి)




సోషల్ మీడియా ద్వారా సామాజిక మాధ్యమాల్లో విద్వేష పూరిత వ్యాఖ్యలు రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని హాలియా ఎస్ ఐ.సాయి ప్రశాంత్ హెచ్చరించారు.హాలియా పోలీస్ స్టేషన్ లో ఆదివారం ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలపై శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఏదైనా పోస్టులు, వీడియోలు,ఫోటోలు సామాజిక మాధ్యమాలలో షేర్ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. మాధ్యమాలలో ఇతరులకు హాని కలిగించవద్దని సూచించారు.

# ఘనంగా పర్రె మైసమ్మ కళ్యాణం

**ఆలేరు నవంబర్ 30 ప్రజా జ్యోతి**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో ఆదివారం కొలనుపాక రోడ్డు వద్ద, పర్రె మైసమ్మ ,మైసాసురా, కళ్యాణం అంగరంగ వైభవంగా, ఆలయ కమిటీ సభ్యులు , భక్తుల సమక్షంలో, డప్పు చప్పులు, వాయిద్యాల మధ్య పంబాల పంతులు ఇమ్మడి రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం తెల్లవారుజాము నుండి కళ్యాణం ఏర్పాట్లు జరిగాయి. అమ్మవారికి మొదటగా మయిళలు తీశారు. అనంతరం అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు.అనంతరం మైలపోలు తీసి, ముత్యాల పటం వేశారు.అమ్మవారిని పట్టు వస్త్రాలతో అలంకరించారు. లగ్నం పోలు లోకి అమ్మవారిని తీసుకువచ్చారు.కమిటీ సభ్యుల దంపతులు అమ్మవారి కాళ్లు కడిగి కన్యాదానం చేశారు. ఇమ్మడి రాజు , భరత్ కుమార్, బద్రీనాథ్ ,దాసరి ప్రశాంత్ , భూపతి చంద్ర పఠం వేసి, గుమ్మడికాయలు బలి ఇచ్చి,అమ్మవారికి బోనాలు సమర్పించి, పండగ ముగించారు. ఆలయం చుట్టూ మామిడి తోరణాలు , వివిధ రకాల పూలు,కొబ్బరి మట్టలతో అలంకరించాం ు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కందుల నర్సింగరావు, సిద్ధంకి మాధవరెడ్డి ,కొరుటూరి ఇస్తారి, గుజ్జ బిక్షపతి, జల్లి నరసింహులు, ఎలుగల పాపయ్య, ఎలుగల మహేందర్, ఎలుగల కుమారస్వామి, సోమిశెట్టి మహేందర్, పూల మహేందర్, ఎలుగల కృష్ణమూర్తి ,రాపోలు మధుసూదన్, ఎలుగల సత్తయ్య, ఎలుగల బాలయ్య, ఎలుగల జగన్, ఎలుగల చంద్రయ్య, ఎలుగల పాపయ్య,ఎలుగల భూపాల్, ఎలుగల శివకుమార్,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులపై కఠిన చర్యలు : ఎస్.ఐ అజ్మీ రమేష్

**కొండమల్లేపల్లి, నవంబర్ 30,(ప్రజాజ్యోతి):**

కొండమల్లేపల్లి : గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండల ప్రజానికానికి, పోటీ చేస్తున్న అభ్యర్థులకు కొండమల్లేపల్లి పోలీసులు కీలక సూచనలు జారీ చేశారు. ఎన్నికల ఆచరణ నియమావళి అమల్లో ఉన్న నేపథ్యంలో ప్రజా శాంతి భద్రతకు భంగం కలిగించే విధంగా ఎలాంటి చర్యలు చేపట్టరాదని ఎస్.ఐ అజ్మీ రమేష్ హెచ్చరించారు.ప్రత్యేకంగా సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే



వ్యాఖ్యలు చేయడం,రాజకీయ దూషణలు చేయడం,అసత్య ప్రచారం చేయడం,ప్రత్యర్థులపై దుష్ప్రచారం చేయడం,ఉద్రిక్తతకు దారితీసే విధంగా పోస్టులు పెట్టడం లేదా ఫార్వర్డ్ చేయడం పూర్తిగా నిషేధం అని స్పష్టం చేశారు.ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై ఐటీ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రజల్లో కలకలం రేపే, శాంతి భద్రతకు విఘాతం కలిగించే ఏ కార్యాచరణనైనా పోలీసు శాఖ తీవ్రంగా పరిగణిస్తుందని తెలిపారు.ఎన్నికలు ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో సాగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కొండమల్లేపల్లి పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# సర్పంచ్ లకు మొదటిరోజు 11 నామినేషన్లు దాఖలు

## వార్డులకు 10 నామినేషన్ లు

**హాలియా,నవంబర్30(ప్రజా జ్యోతి)**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా రెండో విడత నామినేషన్లు ఆదివారం ప్రారంభమయ్యాయి. అనుముల మండలంలోని 24



గ్రామ పంచాయతీలకు గాను 11 మంది సర్పంచ్ అభ్యర్థులు మొదటి రోజు నామినేషన్లు దాఖలు చేశారు. 202 వార్డులకు గాను కేవలం 10 మంది మాత్రమే తమ నామినేషన్లను దాఖలు చేశారు. సర్పంచ్ ల వారీగా కొత్తపల్లి 2 నామినేషన్ లు పంగవానికుంట 1, పంగవానికుంట తండా1,కుపాస్ పల్లి 1,ముక్కామల1, పాలెం4, తిమ్మాపురం1చొప్పున అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.

# కలుకోవ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మండవ వెంకటాద్రి నామినేషన్

**మునగాల నవంబర్ 30 (ప్రజా జ్యోతి):**

మునగాల మండల కేంద్రంలో ఎన్నికల అధికారులు ఏర్పాటు చేసిన నామినేషన్ క్లస్టర్ వద్ద ఆదివారం కలుకోవ గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ అభ్యర్థి మండవ వెంకటాద్రి సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి శోభ బాయ్‌కు తన నామినేషన్ పత్రాలను అతను సమర్పించారు.ఈ సందర్భంగా మండవ వెంకటాద్రి మాట్లాడుతూ, "గత పలువురు పాలకుల నిర్లక్ష్యంతో గ్రామ అభివృద్ధి నిలిచిపోయిందనీ, ప్రజలు నాకు అవకాశం ఇస్తే కలుకోవా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి, జిల్లాలో నెంబర్ వన్ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతాను" అని అన్నారు.నామినేషన్ క్లస్టర్ వద్దకు భారీగా చేరుకున్న వెంకటాద్రి అభిమానులు, కలుకోవ గ్రామస్తులు ఆయనకు తమ మద్దతును తెలియజేశారు.



# ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం

## జీర్ణోద్ధరణ మహా సంప్రోక్షణ పూజకు హాజరైన వేలాదిమంది భక్తులు....





**రాజాపేట, నవంబర్ 30, (ప్రజా జ్యోతి)**

మహిమాన్విత సుమారు 400 సంవత్సరాల చరిత్ర గల అతి పురాతన శ్రీ వేంకటేశ్వర స్వామి మఠం దేవాలయం జీర్ణోద్ధరణ మహా సంప్రోక్షణ, శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి కల్యాణ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఆలయ వంశ పారంపర్య అర్చక స్వాములు మహంతు సత్యనారాయణ దాస్ వైష్ణవ్ రామేశ్వర్ దాస్ వైష్ణవ్, గౌరవ్ కార్యక్రమ నిర్వహణ అద్భుతంగా చేపట్టారు. కార్యనిర్వాకులు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో అర్చక బృందం కళ్యాణ తంతు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో సాంప్రదాయంగా నిర్వహించగా వేలాదిమంది భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా ఆలయాన్ని కల్యాణం మంటప ప్రదేశాన్ని పూలమాలలు పచ్చని తోరణాలతో అందంగా అలంకరించారు. మొదటగా వంశపారంపర్య అర్చక స్వాముల నివాస గృహం నుండి శ్రీ స్వామివారి ఎదుర్కోలు మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. గోల్కొండకు చెందిన మహిళా బృందం ఏకరూప దుస్తులతో కోలాట భజన చేస్తూ స్వామివారి పల్లకముందు నృత్యం చేసి స్వాగతం పలుకగా, ప్రత్యేక నాదస్వర బృందం స్వామివారికి కీర్తనలతో కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. స్వామివారి పల్లకిని మోస్తున్న భక్తజనం భజనలు చేస్తూ సంకీర్తనలతో తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నామ జపంతో గ్రామమంతా మార్మోగింది. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మంటపంలో స్వామి అమ్మవార్ల కళ్యాణాన్ని అద్భుతంగా నిర్వహించగా వేలాదిమంది భక్తులు పాల్గొని జన్మ ధన్యమైందని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమం సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దాతలు పలువురు ప్రముఖులు మహిళలు భక్తులు, జై శ్రీమన్నారాయణ భక్త బృందం పాల్గొన్నారు. స్వామివారి కళ్యాణ తంతు లో అతి ముఖ్య ఘట్టాలైన పాణిగ్రహణం, జంధ్యోపవేతం, జీలకర్ర బెల్లం, మాంగల్య ధారణ, తలంబ్రాలు, వడి బియ్యం కార్యక్రమాలను అర్చకులు రామన్న పంతులు భక్తులకు వివరించారు. అనంతరం మహదాశీర్వచనం తీర్థప్రసాద వితరణ జరిగింది. వేలాదిమంది భక్తులకు అన్నప్రసాద్ వితరణ కార్యక్రమాన్ని ఆలయ వంశపారంపర్య అర్చక స్వాములు నిర్వహించారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను పూర్ణకుంభంతో స్వాగతం పలికి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో గోత్రనామార్చనలు చేసిన రామకృష్ణ శర్మ ఎమ్మెల్యే ను ఆశీర్వచనం చేశారు. దాతలకు కృతజ్ఞతలు చెప్పిన ఆలయ నిర్వహకులు శాలువాతో అభిషేక లడ్డు ప్రసాదంతో సత్కరించారు. ఆలయ చరిత్రలో మునుపెన్నడు జరగని విధంగా శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవం రమనీయంగా జరగడం వేలాదిమంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం విశేషం. సరిగ్గా 300 రోజులు మూడు నామాల స్వామివారి ఆలయ జీర్ణోద్ధరణ పునర్నిర్మాణం కావడం స్వామివారి సంకల్పం మేనని వారి ఆశీస్సులతోనే మరో నాలుగు తరాలపాటు ఆలయం మరింత దేదీప్యమానంగా వెలిగేలా నిర్మాణం జరిగిందని పాల్గొన్న భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమంలో రాజాపేటకు చెందిన మహంత్ సత్యనారాయణ దాస్ చిన్ననాటి ప్రాణ స్నేహితులు ముఖ్యంగా బుడమ సత్యనారాయణ, బిర్రు శ్రీనివాసులు, గాండ్ల నర్సింగరావు లు కృషి చేశారు. గ్రామ అభివృద్ధి ప్రజల ఆరోగ్యం సంక్షేమం కోసం కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆలయ పునర్నిర్మాణం చేసినట్లు సత్యనారాయణ దాస్ మహంత్ చెప్పారు.

# పటేల్ గూడెం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కుమారస్వామి

**ఆలేరు నవంబర్ 30 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం పటేల్ గూడెం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గ్యార కుమారస్వామి కి ఆదివారం అధిష్టానం ప్రకటించడంతో మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, మాజీ ఎంపీపీ అశోక్ వారికి బీఫామ్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సైనికుడు లాగా పనిచేసి కుమారస్వామి గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పిక్క శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు జాగీర్, పులగం యాద రెడ్డి , విక్రమ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాఘవాపురం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన సిద్దగోని శ్రీకాంత్ గౌడ్




**బీబీనగర్**

బీబీనగర్ మండలంలోని రాఘవపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన సిద్ధగోని శ్రీకాంత్ గౌడ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాసేవ కోసం మీ ముందుకు వస్తున్న, గ్రామ బాగు కోసం మీ ముందుకు వస్తున్న అని అన్నారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్, మాజి సర్పంచ్ రక్తని కృష్ణ, మాజి ఉపసర్పంచ్ అంబటి చంద్రయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ రెండో దశ మొదటి రోజు నామినేషన్ ప్రక్రియ షురూ

**అనంతగిరి,నవంబర్ 30 (ప్రజాజ్యోతి):**

రెండవ దశ గ్రామపంచాయతీ ఎన్నికల కోసం ఆదివారం మండలంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. మండలంలో మొత్తం 20 గ్రామపంచాయతీలకు సంబంధించి మండల కేంద్రంతోపాటు, త్రిపురవరం,పాల వరం,వెంకట్రామపురం, గొండ్రియల,శాంతినగర్ గ్రామాలలో 6 కేంద్రాల్లో నామినేషన్ల స్వీకరణకు కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటి రోజు సర్పంచ్ 7, వార్డ్ సభ్యులు 12 అభ్యర్థులు నామినేషన్లు వేశారని ఎంపీడీవో హరి సింగ్ అన్నారు. డిసెంబర్ 2వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. 3న నామినేషన్ల పరిశీలన చేస్తామన్నారు. డిసెంబర్ 5వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ. అదే రోజు అభ్యర్థుల జాబితాను ప్రకటించనున్నట్లు చెప్పారు. డిసెంబర్ 14వ తేదీన ఈ రెండో దశ ఎన్నికల పోలింగ్ జరగనుంది. అదే రోజు ఫలితాలు వెల్లడి జరుగుతుందని తెలిపారు.

# రామన్నపేట మండలం 24 గ్రామాల కుమ్మర సంఘం సర్వసభ్య సమావేశం.



**రామన్నపేట నవంబర్ 30 ప్రజా జ్యోతి**

తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం టి ఆర్ కె ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మరి ఇప్పుడు జయంతి రావు, ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్ కోశాధికారి ఆమంచి రాజలింగం ఉపాధ్యక్షుడు ఏడుకొండల వెంకటేశం నాయకత్వంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి గోపాల్, ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ కోశాధికారి తాడూరి ఆంజనేయులు డిసిఎం ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం టి ఆర్ కె ఎస్ .ఈ రోజు రామన్నపేట మండలం సర్వసభ్య సమావేశంను శ్రీ లక్ష్మీనరసింహ మినీ ఫంక్షన్ హాల్ నందు గ్రామ కమిటీలను మరియు మండల కమిటీని 24 గ్రామాల అధ్యక్ష కార్యదర్శుల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సర్వసభ్య సమావేశం సభాధ్యక్షులుగా బొడ్డుపల్లి సైదులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. రామన్నపేట మండల అధ్యక్షులుగా ఊట్కూరు శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శిగా తాడూరు సైదులు, కోశాధికారి ఊట్కూరు సాయికుమార్, గౌరవాధ్యక్షులు బొడ్డుపల్లి సైదులు, ఉపాధ్యక్షులు పుస్కూరి నాగరాజు మరియు బేక్కంటి వీరేశం, సహాయ కార్యదర్శి ఐలాపురం శ్రీనివాస్ మరియు ఆమంచి వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి మాసంపల్లి వెంకటేష్, గౌరవ సలహాదారులు ఉట్కూరి మల్లేశం, యువత విభాగం అధ్యక్షుడు చిట్టిమల్ల రవికుమార్, వృత్తిదారుల విభాగం అధ్యక్షుడు బెక్కంటి రాములుగారు, రాజకీయ విభాగం అధ్యక్షుడు ఊట్కూరి నరసింహ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏడుకొండల వెంకటేశం , జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా కోశాధికారి తాడూరి ఆంజనేయులు డిసిఎం, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తాడూరు వెంకటేశం, ప్రచార కార్యదర్శి గుమ్మడిల్లి భాస్కర్, లీగల్ సెల్ విభాగం తాడూరు బాల మల్లయ్య, నల్లగొండ జిల్లా ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీ గెలిపించండి

**సిరిగిరెడ్డి మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు**



**రామన్నపేట నవంబర్ 30: ప్రజా జ్యోతి**

రామన్నపేట మండలం శోభనాద్రిపురం గ్రామ సర్పంచి అభ్యర్థిగా ఏటేల్లి. పరమేష్ కి నామినేషన్ పత్రాలు అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని తెలిపినారు ఈ కార్యక్రమంలో రామన్నపేట పట్టణ అధ్యక్షులు మమ్మద్ జమీరుద్దీన్ గ్రామ శాఖ అధ్యక్షులు కడారి శ్రీను నాయకులు కొండ కింది శేఖర్ రెడ్డి శ్రీనివాస్ కొండ కింది భూపాల్ రెడ్డి పులిపలుపుల సాయికిరణ్ నల్లబోలు లింగయ్య పబ్బతి జాంగిర్ బొడిగె కిరణ్ కుమార్ ముక్కామల పాపయ్య ముక్కామల సతీష్ గోగు సైదులు బోడిగే పెద్ద నరేష్ గంగావతి ఆంజనేయులు ముక్కామల మహేష్ కడారి సతీష్ ముక్కామల రమేష్ బీఎస్పీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్ర నరేష్ ఏరుకట్ల నరసింహ బుడిగా ఆంజనేయులు పాల్గొన్నారు.

# పదవి ముఖ్యం కాదు నా ఊపిరి ఉన్నంతవరకు గ్రామం అభివృద్ధి కోసం పోరాడుతా .. మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న

**మునుగోడు, నవంబర్ 30(, ప్రజా జ్యోతి)**

మునుగోడు మండల కేంద్రంలోని స్థానిక సర్పంచ్ ఎలక్షన్స్ జరగబోతున్న తరుణంలో మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న పత్రిక సమావేశంలో మాట్లాడుతూ నా ఊపిరి ఉన్నంతవరకు నేను నా గ్రామాన్ని గ్రామ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటాను నన్ను నాకుటుంబాన్ని మూడు దశాబ్దాలుగా ప్రజాప్రతినిధిగా గెలిపించిన మునుగోడు ప్రజలకు నేను ఎప్పుడు రుణపడి ఉంటా ముఖ్యంగా ఇప్పుడు జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో రిజర్వేషన్ల భాగంగా బీసీ మహిళకు వచ్చినందున మేము మహిళా సర్పంచిగా గెలుపు కై గ్రామానికి సేవ చేసేంత ధైర్యం మహిళా కు వచ్చినందున అందుకు నేను పోటీ చేయలేకపోతున్నాం కానీ నాకు ఏ పదవి లేకపోయినా నేను అనునిత్యం ప్రజల్లో కూలి నాలి పేద బిక్కి గ్రామ ప్రజలకు వచ్చే సమస్యలు గ్రామ సమస్యలు మరియు రైతుల పక్షాన ఎక్కడ అన్యాయం జరిగినా ప్రజల పక్షాన నిరంతరం ఒక సివిల్ సర్పంచిగా ప్రజలకు అండగా ఉంటాను



# పంచాయతీ పోరు షురూ..!

## -పంచాయతీ ఎన్నికల నామినేషన్ల పర్వం ప్రారంభం

## -తొలిరోజు 172 నామినేషన్లు దాఖలు

## -సర్పంచులకు 92వార్డు సభ్యుల స్థానాలకు 80మంది వార్డు సభ్యులు నామినేషన్ దాఖలు

## -కేంద్రాల వద్ద పోలీసుల పటిష్ట బందోబస్తు

**నిడమానూరు ,నవంబర్ 30 (ప్రజాజ్యోతి):**

నాగార్జునసాగర్ నియోజకవర్గంలో పలు మండలాల్లోని గ్రామపంచాయతీ ఎన్నికల రెండవ దశలో భాగంగా ఆదివారం నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ సందర్భంగా



నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. రెండో విడతలో 148 గ్రామ పంచాయతీలు, 1270వార్డు స్థానాలకు నామినేషన్లు పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ క్రమంలో రెండోవిడతలో భాగంగా అనుముల మండలంలోని 24పంచాయితీలు, 212వార్డులు..లకు గాను 11మంది సర్పంచ్ అభ్యర్థిత్వానికి నామినేషన్ దాఖలు ,10మంది వార్డు సభ్యులు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.నిడమనూరు మండలంలోని 29పంచాయితీలు256వార్డులకు గాను 19మంది సర్పంచ్ అభ్యర్థిత్వానికి నామినేషన్ దాఖలు ,11మంది వార్డు సభ్యులు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.తిరుమలగిరి( సాగర్) మండలంలోని 35పంచాయితీలు,288వార్డులకు గాను 26మంది సర్పంచ్ అభ్యర్థిత్వానికి నామినేషన్ దాఖలు ,17మంది వార్డు సభ్యులు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.పెద్దవూర మండలంలోని 28 పంచాయతీలు,244 వార్డులకూ గాను 17మంది సర్పంచ్ అభ్యర్థిత్వానికి నామినేషన్ దాఖలు ,24మంది వార్డు సభ్యులు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.త్రిపురారం మండలంలోని 32 పంచాయతీ లు,270 వార్డులకుగాను 19మంది సర్పంచ్ అభ్యర్థిత్వానికి నామినేషన్ దాఖలు ,18మంది వార్డు సభ్యులు నామినేషన్ పత్రాలు దాఖలు పత్రాలు స్వీకరించారు.ఆదివారం నుంచి నామినేషన్ల ప్రక్రియ డిసెంబర్ 2 వరకు కొనసాగనుంది. మండలంలోని తోమ్మిది నిర్దేశిత నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో రిటర్నింగ్ అధికారులు ఉదయం నోటిఫికేషన్లు విడుదల చేశారు.అంతకు ముందు ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు సర్పంచ్ మరియు వార్డు సభ్యుల పదవుల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ప్రతి కేంద్రంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ల వద్ద గ్రామ పంచాయతీ కార్యదర్శులు అభ్యర్థుల పన్ను బకాయిలను పరిశీలించడంతో పాటు వివిధ






ప్రశ్నలకు సమాధానాలు అందిస్తున్నారు. ఆదివారం మండలంలోని తొమ్మిది నామినేషన్ కేంద్రాలను నిడమానూరు ఎంపిడిఓ హిమబిందు సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. నిడమానూరు మండల కేంద్రంలో విలేకరులతో ఎంపిడిఓ మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరుగుతోందని తెలిపారు. ఆయన వెంట సహాయ జిల్లా ఎన్నికల అధికారి, ఎంపీడీవో హిమబిందు, తహసిల్దార్ కృష్ణయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.

